ఎత్తిపోతలకు ఏవీ కరెంటు లెక్కలు?

- కావాల్సిన విద్యుత్తుపై అంచనాలు నిల్
- గత ఏడాది వరకు ఇప్పటికే ప్రతిపాదనలు
- అవసరమయ్యే విద్యుత్తుపై ఏటా లెక్కలు
- విద్యుత్తు సంస్థలకు ముందే ప్రతిపాదనలు
- ఈ ఏడాది ఇప్పటికీ దృష్టిసారించని సర్కారు

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో సాగునీటి పారుదలశాఖకు సంబంధించి ఎత్తిపోత పథకాలకు ఈ ఏడాది ఏ మేరకు విద్యుత్తు అవసరం ఉంటుంది? ఏ సమయాల్లో అవసరం ఉంటుంది? తదితర అంశాల్లో ఇప్పటికీ ప్రభుత్వం దృష్టి సారించలేదు. రాష్ట్రంలో దాదాపు చాలావరకు మేజర్ సాగునీటి ప్రాజెక్టులన్నీ ఎత్తిపోతల మీదే ఆధారపడి ఉన్నాయి. కాళేశ్వరం, దేవాదుల, ఏఎమ్మార్పీ, కల్వకుర్తి, కోయిల్‌సాగర్, రాజీవ్‌భీమా, నెట్టెంపాడు, వందల సంఖ్యలో ఐడీసీ స్కీమ్‌ల కిందే మేజర్ ఆయకట్టు ఉన్నది. ఈ ఎత్తిపోతలకు సుమారు 6 వేల మెగావాట్ల విద్యుత్తు అవసరం ఉంటుంది. గత ఏడాది వరకు నీటి సంవత్సరం ప్రారంభంలోనే ఆ ఏడు సీజన్‌కు సంబంధించి ఎత్తిపోతల పథకాలకు అవసరమయ్యే విద్యుత్తు అంచనాలను రూపొందించేవారు. వర్షపాతం, వాతవరణశాఖ అందించే నివేదికలను బట్టి ఏ ఎత్తిపోతల పథకానికి ఎంత విద్యుత్తు అవసరం అవుతుంది? ఏ సమయంలో విద్యుత్తు సరఫరా చేయాల్సి ఉంటుంది? అన్నది అంచనా వేసేవారు. వర్షపాతం సమృద్ధిగా ఉంటే విద్యుత్ డిమాండ్ 30-40, వర్షాలు సరిగా కురవని పక్షంలో 60 శాతం ఉంటుందని లెక్కలు వేసేవారు. ఇరిగేషన్ శాఖ ఈ అంచనాలను ఏప్రిల్, మేలోనే రూపొందించి ప్రభుత్వానికి, విద్యుత్తు పంపిణీ సంస్థలకు అందజేసేది. ఈ సారి మాత్రం ప్రభుత్వం ఇప్పటివరకు విద్యుత్తు అంచనాలపై దృష్టి పెట్టలేదు. అంచనాల లెక్కలు లేకపోతే రాబోయే సీజన్‌లో ఇబ్బందులు వస్తాయని సంబంధిత వర్గాలు వెల్లడిస్తున్నాయి. ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాల్సిన అవసరాన్ని నొక్కి చెప్తున్నాయి.

'సింగూరు'కు రూ.168.30కోట్లు

సంగారెడ్డి జిల్లాలోని సింగూరు ప్రాజెక్టు కాల్వల సిమెంట్ కాంక్రీట్ లైనింగ్ పనులకు ప్రభుత్వం రూ.168.30 కోట్లతో పరిపాలన అనుమతులను మంజూరు చేసింది. సదాశివపేట, మునిపల్లి, చౌట్కూర్, పుల్కల్, ఆందోల్ మండలాల్లోని కాల్వలకు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. నిర్మల్ జిల్లాలోని ఎస్సారెస్పీ బ్యాక్‌వాటర్ ఆధారంగా సిద్దులకుంట లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణకు రూ.80.50 లక్షలు మంజూరు చేసింది. లోకేశ్వరం మండలంలోని కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పునరుద్ధరణకు రూ.2.23 కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు పనులు చేపట్టాలని సంబంధిత చీఫ్ ఇంజినీర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

అక్రమాలు జరగలేదు!

మొదటిపేజీ తరువాయి...

గ్రేస్ మార్కుల గురించి సమీక్షిస్తున్నామని, అనుమానాస్పదంగా ఉన్న 1500 మంది విద్యార్థుల మార్కులను పునః పరిశీలించడానికి కేంద్ర విద్యా శాఖ మంత్రి ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. దాని నివేదిక అనంతరం తగిన చర్య తీసుకుంటామన్నారు.అయితే నీట్ ప్రవేశాల ప్రక్రియపై ఇది ఎలాంటి ప్రభావం చూపదని అన్నారు.

నీట్ నిర్వహణలో ఎలాంటి అక్రమాలు జరగలేదని, ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్య పుస్తకాల మార్పు, గ్రేస్ మార్కులు, కొన్ని సెంటర్లలో తక్కువ సమయం కేటాయింపు వంటివి సమస్యలుగా గుర్తించామన్నారు. తాము అన్ని అంశాలను పారదర్శకంగా పరిశీలించిన తర్వాతే తుది ఫలితాలు వెల్లడించామన్నారు. నీట్ పరీక్ష సమగ్రతకు ఎలాంటి భంగం కలగ లేదని, దానిని కాపాడటంలో రాజీపడే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. దేశంలోనే కాదు, ప్రపంచంలోనే అతి పెద్ద పోటీ పరీక్ష అయిన నీట్‌ను 4,750 కేంద్రాల్లో నిర్వహించగా, 24 లక్షల మంది హాజరయ్యారని, అయితే ఆరు కేంద్రాల్లో ప్రశ్న పత్రాలను తప్పుగా పంచడం వల్ల 16 వేల మంది విద్యార్థులపై దీని ప్రభావం పడిందన్నారు. తమకు పరీక్షల్లో తక్కువ

సుబోధ్ కుమార్

సమయం కేటాయించారని ఆరోపిస్తూ కొంత మంది కోర్టును ఆశ్రయించారని, దీనిపై నిపుణుల కమిటీని వేసి వాటిని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయా సెంటర్ల నుంచి వచ్చిన నివేదికలతో పాటు సీసీ టీవీ ఫుటేజ్‌లు పరిశీలించి నిజాలు నిర్ధారిస్తామని చెప్పారు.

కోర్టులకెక్కిన విద్యార్థులు

నీట్ పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగాయని, తమకు న్యాయం చేయాలని కోరుతూ పలువురు విద్యార్థులు ఎన్‌టీఏకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు సహా, పలు హైకోర్టులను ఆశ్రయించారు. అలాగే పలు కోచింగ్ సెంటర్లు సైతం కేసులు దాఖలు చేశాయి. తమిళనాడు ప్రభుత్వం కూడా కోర్టుకెక్కే యోచనలో ఉంది. కాగా, నీట్‌లో అక్రమాలు జరిగాయని, వాటి ఫలితాల వెల్లడిపై స్టే విధించాలంటూ మే 17న దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు తిరస్కరించింది.

నలుగురు సభ్యులతో కమిటీ

నీట్‌లో 1500 మంది విద్యార్థులకు గ్రేస్ మార్కులు కలపడం, ఇతర ఆరోపణలను సమీక్షించడానికి కేంద్ర విద్యా శాఖ నలుగురు సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు శనివారం ప్రకటించింది. యూపీఎస్‌సీ మాజీ చైర్మన్ నేతృత్వంలోని నలుగురు సభ్యుల కమిటీ వారం రోజుల్లో దీనిపై తన నివేదికను అందజేస్తుంది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు సంబంధిత విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించేది లేనిదీ నిర్ణయిస్తామని ఎన్‌టీఏ డీజీ తెలిపారు.

రద్దు చేయాల్సిందే: విపక్షాలు

నీట్ పరీక్ష నిర్వహణపై అనుమానాలు వస్తున్న నేపథ్యంలో పలు పార్టీలు ఈ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేశాయి. సుప్రీం కోర్టు పర్యవేక్షణలో దీనిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత జాస్మిన్ షా డిమాండ్ చేశారు. నీట్‌లో అవకతకల కారణంగా తమ రాష్ట్ర విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని, దీనిని వెంటనే రద్దు చేయాలని మహారాష్ట్ర, తమిళనాడు ప్రభుత్వాలు డిమాండ్ చేశాయి. నీట్ పరీక్ష అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని ఐఎంఏ జూనియర్ డాక్టర్ల నెట్‌వర్క్ డిమాండ్ చేసింది.

నీట్-2024ను మళ్లీ నిర్వహించాలి

జగిత్యాల, జూన్ 8: గత నెలలో నిర్వహించిన నీట్ -2024 పరీక్షను తిరిగి నిర్వహించాలని వైద్య విద్యార్థులు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణలోని జగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డుపై బైఠాయించి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ కటాఫ్, నెగెటివ్ మార్కులకు భిన్నంగా నీట్ ఫలితాలు ఉండటంపై ఆవేదన వ్యక్తం చేశారు. 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడొద్దని, పరీక్ష నిర్వహణపై వచ్చిన ఆరోపణలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణ జరిపించాలని, నీట్ 2024ను తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు.

వారణాసిలో నిరసన చేపడుతున్న బీహెచ్‌యూ విద్యార్థులు

కేంద్రం వెంటనే స్పందించాలి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన కీలకమైన నీట్ అంశంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నీట్ ఎగ్జామ్‌కు సంబంధించిన వ్యవహారాలు చూస్తుంటే కచ్చితంగా అవకతవకలు జరిగినట్లు స్పష్టంగా అర్థమవుతోందని ట్విట్టర్ వేదికగా కేటీఆర్ పేర్కొన్నారు. నీట్ ఫలితాలను ఎన్నికల ఫలితాల రోజే హడావుడిగా విడుదల చేయటం కూడా అనేక అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు. కొత్తగా ఏర్పడనున్న ఎన్డీయే సర్కార్ రానున్న రోజుల్లో ఇలాంటి సమస్యలకు సంబంధించి చాలా సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

మౌలిక్ పటేల్

క్యాన్సర్‌తో పోరాడుతూ..

నీట్‌లో ఘన విజయం మహారాష్ట్ర విద్యార్థి ప్రతిభ

ముంబై, జూన్ 8: ప్రాణాంతకమైన క్యాన్సర్ వ్యాధితో ఒక పక్క పోరాడుతూనే నీట్‌లో 720కి 715 మార్కులు సాధించిన ముంబైలోని ఘట్కోపర్‌కు చెందిన మౌలిక్ పటేల్ అనే విద్యార్థి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. అలెన్ కెరీర్ ఇనిస్టిట్యూట్‌లో మౌలిక్ 11వ తరగతి చదువుతుండగా, క్యాన్సర్ వ్యాధి ఉన్నట్టు బయటపడటంతో దానికి చికిత్స తీసుకోవడం ప్రారంభించాడు. క్లిష్టతరమైన 23 కెమోథెరపీ, 32 రేడియేషన్ ట్రీట్‌మెంట్లు తీసుకున్నాడు. దీంతో కాలేజీకి వెళ్లడానికి వీలుపడేది కాదు. అయినా చికిత్సలో తీవ్ర బాధ అనుభవిస్తూనే ఆన్‌లైన్‌లో కోచింగ్ తీసుకుని మహారాష్ట్ర బోర్డ్ పరీక్షల్లో 94.67 శాతం సాధించాడు. మరోపక్క ఎన్నో లక్షల మంది హాజరయ్యే నీట్ కూడా రాసి అందులో 720కి 715 మార్కులు పొందాడు. పట్టుదల, కృషి ఉంటే దేనినైనా సాధించవచ్చునని, క్యాన్సర్ తనను బాధించినా నీట్‌లో ఎలాగైనా విజయం సాధించాలని చదివి ఒక పక్క క్యాన్సర్‌ను జయించడమే కాక, చదువులో తన లక్ష్యాన్ని నెరవేర్చుకున్నట్టు మౌలిక్ పటేల్ తెలిపాడు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను	వరుడు కావలెను
★రెడ్డి:32 Yrs, 5'11'', B.Tech., MS, SWE, USA, 140 K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★రెడ్డి:31 Yrs, 5'4'', MBBS, MD, Doctor వధువుకు MD చేసిన Doctor, వరుడు కావలెను. 9248064777
★కాపు:28 Yrs, 5'10'', B.Tech., SWE, Hyd, 18 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999	★కాపు:29 Yrs, 5 Ft, B.Tech., SWE, Hyd, 12 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★మున్నూరుకాపు:27 Yrs, 5'9'', B.Tech., SWE, HYD, 10 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599	★మున్నూరుకాపు:32 Yrs, 5'4'', B.Tech, SWE, 10 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★కమ్మ:29 Yrs, 5'6'', B.Tech., SWE, Central Govt. Job. 9.5 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229	★కమ్మ:30 Yrs, 5'4'', MBA (IIM) SWE, 30 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★క్షత్రియ: 29 Yrs, 5'6'', B.Tech, SWE, Hyd, 14.4 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777	★క్షత్రియ:30 Yrs, 5'4'', B.Tech, SWE, 18 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★గౌడ్:31 Yrs, 5'8'' B.Tech, SWE, Hyd, 12 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888	★గౌడ్: 25 Yrs, 5'6'', MS, USA, SWE, 80 K P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★ముదిరాజ్:29 Yrs, 5'7'', B.Tech, SWE, Hyd, 10 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444	★ముదిరాజ్: 27 Yrs, 5 Ft, MBA, Sr. Analyst, Hyd, 40,000/-PM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
★SC-మాల:28 Yrs, 5'4'', B.Tech., PG., Canada, 90K P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229	★SC-మాల: 26 Yrs, 5'3'', MBA, SWE, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★SC-మాదిగ: 31 Yrs, 6 Ft, M.Tech, Civil Engineer, Hyd, 70,000/- P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9010051444	★SC-మాదిగ:28 Yrs, 5 Ft, MBA, SWE, 8 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
★II MATCH: 32 Yrs, 6 Ft, B.S. & PG, Govt. Job, Hyd, 8 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888	★II MATCH: 38 Yrs, 5 Ft, MBA SWE, 10 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

వధువు కావలెను
★కోమట్ల అమ్మాయి కావలెను: 1, 2 కొమట్ల అబ్బాయి 35, MSc., MEd ప్రైవేట్ లెక్చరర్, 33 వేలు. ఆస్తి 80 లక్షలు, వీరయ్య, నల్లగొండ. M9HB, మునుగోడు రోడ్, 9121325068
★డైరెక్ట్ కాంటాక్ట్: ఆర్య వైశ్య, 46 Yrs, 5'5'', బిజినెస్, జాబ్, 30 Cr. స్థిరాస్తి గల ఏకైక అబ్బాయికి అందమైన అమ్మాయి కావలెను. (నో బ్రోకర్స్) Ph: 9182161015, 7680872085

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)
ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

మంచిర్యాల
మాదిగ వివాహ పరిచయ వేదిక
ఫీజు: రూ. 1000/-
ఆదివారం ఉ.10.00 గంటల నుండి సా.6.00 గంటల వరకు
తేది: 16-06-2024
నిర్వహణ: స్వప్న వివాహ వేదిక
ఫోన్: 9347046175

10వేల పీఎస్ హెచ్ఎం పోస్టులు మంజూరుచేయాలి

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): గతంలో ప్రకటించినట్టుగా 10వేల పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరుచేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్‌కుమార్, నాగిరెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులను మంజూరుచేయాలని, నాలుగు పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలి డిమాండ్ చేశారు.

ఈ-సెట్‌లో 12,988 సీట్లు

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): డిప్లొమా, బీఎస్సీ గణితం కోర్సులు పూర్తిచేసిన వారికి బీటెక్ సెకండియర్‌లో ప్రవేశాలు కల్పించే ఈ-సెట్ వెబ్ కౌన్సెలింగ్ శనివారం నుంచి ప్రారంభమైంది. ప్రాసెసింగ్ ఫీజు చెల్లింపు, స్లాట్ బుకింగ్ శనివారం నుంచి ప్రారంభంకాగా, తొలిరోజు 6,219 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ నెల 10 నుంచి 12 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్, 10 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశామిచ్చారు. 8న విద్యార్థులకు సీట్లు కేటాయిస్తారు. ఇంజినీరింగ్‌లో 11,808, ఫార్మసీలో 1,180, మొత్తం 12,988 సీట్లున్నాయి. కోర్సులవారీగా తీసుకుంటే సీఎస్ఈలో 3,153, ఈసీఈలో 1,750, సీఎస్ఈ ఏఐఎంఎల్‌లో 1,606, డాటాసైన్స్‌లో 1,105 చొప్పున సీట్లున్నాయి.

11న ఉద్యానవర్సిటీ స్నాతకోత్సవం

ములుగు, జూన్ 8: సిద్దిపేట జిల్లా ములుగులోని శ్రీకొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయ 3వ స్నాతకోత్సవాన్ని ఈనెల 11న నిర్వహిస్తున్నట్టు వీసీ డాక్టర్ నీరజా ప్రభాకర్ శనివారం మీడియాకు వెల్లడించారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా గవర్నర్, వర్సిటీ వీసీ రాధాకృష్ణన్, తమిళనాడు అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ గీతాలక్ష్మి హాజరుకానున్నట్టు పేర్కొన్నారు. ఈ వేడుకలో డిగ్రీ, పీజీ పట్టాలను అందజేయనున్నట్టు తెలిపారు.

ఐసెట్ ఆన్సర్ కీ, రెస్పాన్స్ షీట్ల విడుదల

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ఈనెల 5, 6న జరిగిన ఐసెట్-2024 పరీక్షకు సంబంధించిన ప్రాథమిక ఆన్సర్ కీని కాకతీయ యూనివర్సిటీ శనివారం విడుదల చేసింది. ఆన్సర్ కీతో పాటు పరీక్ష ప్రశ్నాపత్రాలు, అభ్యర్థుల రెస్పాన్స్ షీట్లను కూడా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ప్రాథమిక కీపై ఆదివారం సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలను స్వీకరించనున్నారు. ఆ తర్వాత ఫైనల్ కీతోపాటు ఫలితాలను వెల్లడించనున్నారు.

టీచర్ల బదిలీలు, పదోన్నతులు షురూ

పండిత్, పీఈటీ అప్‌గ్రేడేషన్, సీనియార్టీ జాబితా విడుదల

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమైంది. పండితులు, పీఈటీ, అప్‌గ్రేడేషన్ జాబితాను శనివారం విడుదల చేశారు. జిల్లాలవారీగా స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పొందే గ్రేడ్ -2 భాషాపండిత్ పోస్టులు, పీఈటీ నుంచి పీడీగా పదోన్నతి పొందే పోస్టుల జాబితాను విడుదల చేశారు. రాష్ట్రంలో ఎస్ఏ తెలుగు పోస్టులు 5,046 ఉండగా 4,493, ఎస్ఏ హిందీ 4,353 పోస్టులకు 3,883, ఎస్ఏ ఉర్దూలో 270 పోస్టులకు 240, మరాఠీ 13 పోస్టులకు 10, సంస్కృతం, కన్నడలో 2 పోస్టులకు 2 అప్‌గ్రేడ్ చేయనున్నారు. రాష్ట్రంలో 9,686 ఎస్ఏ పోస్టులుంటే అప్‌గ్రేడేషన్ ద్వారా 8,630 ఎస్ఏ పోస్టులను నింపుతారు. ఇక పీఈటీ పోస్టులు 2,240 ఉంటే, 1,849 పోస్టులను పీఈటీలకు పీడీలుగా పదోన్నతి కల్పించి భర్తీ చేస్తారు. జిల్లాలవారీగా, పోస్టులవారీగా జాబితాలను విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు.

మల్టీజోన్-1 షెడ్యూల్ ఇలా..

ఆదివారం వరకు ప్రమోషన్ల కోసం ఎస్‌జీటీ, దాని సమానమైన కేడర్ పోస్టులకు సంబంధించిన సీనియార్టీ లిస్టులు ప్రకటిస్తారు. స్కూల్ అసిస్టెంట్ ఖాళీలను ప్రకటిస్తారు. సీనియార్టీ జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, ఎస్‌జీటీ పోస్టుల ఖాళీల ప్రకటన ఉంటుంది. 10,11 తేదీల్లో సీనియార్టీ లిస్టుపై డీఈవోల అభ్యంతరాల స్వీకరణ. 12న ఎస్‌జీటీ క్యాడర్ ఫైనల్ సీనియార్టీ లిస్టు. 13 నుంచి 16 వరకు మేనేజ్‌మెంట్లవారీగా స్కూల్ అసిస్టెంట్, దానిసమానమైన క్యాడర్ పోస్టుల ప్రమోషన్లకు వెబ్‌ఆప్షన్లు, పదోన్నతి ఉత్తర్వుల జారీ. 17న ఎస్‌జీటీ వేకెన్సీల జాబితా, రోస్టర్ పాయింట్ల ఆధారంగా సీనియార్టీ లిస్టు. 18 నుంచి 20వరకు ఫైనల్ సీనియార్టీ లిస్టు ప్రకటన, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ. 21, 22న సెకండరీ గ్రేడ్ టీచర్లకు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు జారీచేస్తారు.

మల్టీజోన్-2లో ప్రక్రియ ఇలా..

ఆదివారం వరకు జిల్లా పరిషత్ మేనేజ్‌మెంట్ హెడ్ మాస్టర్ల ప్రమోషన్ల కోసం స్కూల్ అసిస్టెంట్ లేదా దానిసమానమైన క్యాడర్ పోస్టులకు సంబంధించిన టీచర్ల ప్రొవిజినల్ సీనియార్టీ లిస్టు, ఆబ్జెక్షన్ల స్వీకరణ, సమస్యల పరిష్కారం. 10,11 తేదీల్లో ఫైనల్ సీనియార్టీ లిస్టు, ప్రమోషన్ ఆర్డర్స్ జారీ, స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ కోసం ఎస్‌జీటీలు, దానికి సమానమైన క్యాడర్ ప్రొవిజనల్ సీనియార్టీ లిస్టు. 12, 13 తేదీల్లో ప్రమోషన్ల తర్వాత స్కూల్ అసిస్టెంట్ ఖాళీల లిస్టు. 14, 15న సీనియార్టీ లిస్టుపై అభ్యంతరాలు, డీఈవోలకు ఫిర్యాదులకు అవకాశం. 16 నుంచి 18 వరకు ఫైనల్ సీనియార్టీ లిస్టు, స్కూల్ అసిస్టెంట్ల ట్రాన్స్‌ఫర్స్‌కు వెబ్ ఆప్షన్లు, ఎడిట్ ఆప్షన్, ఎస్‌జీటీ, దాని సమానమైన క్యాడర్ పోస్టులకు సంబంధించిన ఫైనల్ సీనియార్టీ లిస్టు. 19న స్కూల్ అసిస్టెంట్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు. 20న స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్ల కోసం ఖాళీల లిస్టును ప్రదర్శిస్తారు. 21 నుంచి 24 వరకు ఎస్‌జీటీల ఫైనల్ సీనియార్టీ లిస్టు, వెబ్ ఆప్షన్లు, స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతుల జారీ. 25న ఎస్‌జీటీల ఖాళీల ప్రకటన. 26 నుంచి 28 వరకు బదిలీల కోసం ఎస్జీటీల సీనియార్టీ లిస్టు, వెబ్ ఆప్షన్ల స్వీకరణ, ఎడిట్ ఆప్షన్. 29, 30 తేదీల్లో ఎస్జీటీలకు బదిలీ ఉత్తర్వులు

పదోన్నతుల్లో తీరని నష్టం: ఎస్జీటీ ఫోరం

టీచర్ల పదోన్నతుల్లో సెకండరీ గ్రేడ్ టీచర్లకు (ఎస్జీటీ) తీవ్ర నష్టం జరుగుతుందని ఎస్జీటీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శిరందాసు రామదాసు ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్జీటీలకు 10వేల పీఎస్ హెచ్ఎం పోస్టులని ప్రకటించి, కేవలం 2,130 పోస్టులను మాత్రమే చూపారని, దీంతో తమకు తీరని నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. మల్టీ జోనల్ కేడర్ ఉపాధ్యాయ సంఘాలు తమకు జరుగుతున్న నష్టంపై చోద్యం చూస్తున్నాయని మండిపడ్డారు. పరిస్థితి చూస్తుంటే భవిష్యత్తులో ఎస్జీటీలు ఎస్జీటీలుగానే పదవీ విరమణ పొందుతారని, దీంతో తాము పదోన్నతులపై ఆశలు వదులుకోవాల్సిన పరిస్థితులున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.

నేడే జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు

- ర్యాంకులను విడుదల చేయనున్న ఐఐటీ మద్రాస్
- తెలంగాణ నుంచి 24వేల మంది పరీక్షకు హాజరు

సీట్ల కేటాయింపు	సీట్ అలకేషన్	ఫీజు చెల్లింపు గడువు
రౌండ్ -1	జూన్ 20	జూన్ 24
రౌండ్ -2	జూన్ 27	జూలై 1
రౌండ్ -3	జూలై 4	జూలై 8
రౌండ్ -4	జూలై 10	జూలై 15
రౌండ్ -5	జూలై 17	జూలై 22

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): ఐఐటీలు సహా ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు ఆదివారం ఐఐటీ మద్రాస్ విడుదల చేయనుంది. మే 26న జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను జాతీయంగా నిర్వహించగా తెలంగాణ నుంచి 24వేలకు పైగా విద్యార్థులు హాజరయ్యారు. నిరుడు జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఆలిండియా టాపర్‌గా తెలంగాణకు చెందిన వావిలాల చిద్విలాస్‌రెడ్డి నిలిచారు. ఈ ఏడాది జేఈఈ మెయిన్‌లో15 మంది వంద పర్సంటైల్‌ను సాధించారు. జోసా కౌన్సెలింగ్ సోమవారం నుంచి ప్రారంభంకానుంది. ఈ నెల 15న మాక్ సీట్ల కేటాయింపు -1, 17న మాక్ సీట్ల కేటాయింపు -2 ఉంటుంది. 18వ తేదీతో రిజిస్ట్రేషన్ ముగుస్తుంది. 19న వెరిఫికేషన్‌ను చేపడతారు.

రేపటి నుంచి పీజీఈ సెట్ పరీక్షలు

- హైదరాబాద్, వరంగల్‌లో 13 వరకు ఎగ్జామ్స్

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): జేఎన్టీయూ ఆధ్వర్యంలో నిర్వహించే పీజీఈ సెట్ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. హైదరాబాద్, వరంగల్ నగరాల్లో ఈ పరీక్షలను ఈ నెల 13 వరకు నిర్వహిస్తామని పీజీఈ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ అరుణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. 22,712 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో 19 సబ్జెక్టులకు ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేశామని పేర్కొన్నారు. విద్యార్థులు ఒరిజినల్ ఐడీ కార్డులను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పీజీ ఇంజినీరింగ్ కోర్సులు చదివేందుకు వెయ్యి మందికి పైగా ఇతర రాష్ట్రాల విద్యార్థులు పీజీఈ సెట్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు 332 మంది ఉండగా, ఏపీ నుంచి 813 మంది ఉన్నారు.

నేడే గ్రూప్-1 ప్రిలిమ్స్

- నిమిషం ఆలస్యమైన అనుమతి లేదు
- పరీక్ష కేంద్రాల్లో ఉదయం 10 గంటలకే గేట్లు క్లోజ్
- హాల్‌టికెట్‌పై పాస్‌పోర్టు ఫొటో అతికించడం తప్పనిసరి
- పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి: టీజీపీఎస్సీ

హైదరాబాద్, జూన్ 8 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఆదివారం నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిం